రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి

- కొనసాగుతున్న సీపీఎం ఇంటింటి సర్వే

మహబూబాబాద్ అర్బన్: జమాండ్లపల్లిలో సాగు చేసుకుంటున్న రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి 2, 3వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు బాధ్యులు సైదులు, రాజేశ్వరి, వెంకన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా నిధులు కేటాయించి దళిత వాడలను అభివృద్ధి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని మాధవాపురం గ్రామంలో స్థానిక సమస్యలపై ఆదివారం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చేపూరి గణేష్, బ్రహ్మం, ఆరూరి శ్రీను, బాబు, కృష్ణ, నాగన్న, వెంకన్న, సూరమ్మ పాల్గొన్నారు.

కాల్వకు మరమ్మతులు చేపట్టాలి

కురవి: మండలంలోని నేరడ గ్రామంలో పెద్ద చెరువు నుంచి పెద్ద కాలువ మరమ్మతుల చేపట్టాలని సీపీఎం గ్రామ కార్యదర్శి కొమ్ము మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, వెంకన్న, వీరన్న, ఐలయ్య పాల్గొన్నారు.


మమబూబాబాద్ అర్బన్: రైతులతో మాట్లాడుతున్న సీతారాంనాయక్

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఇంటింటి సర్వేను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, పార్టీ గ్రామ కార్యదర్శి ముద్రకోల శ్రీను, జల్లె జయరాజ్, సావిత్ర, ఎల్లయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి

నెహ్రూసెంటర్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టి అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం టూటౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు నక్క సైదులు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజమౌళి, హేమానాయక్, శ్రీనివాస్, వెంకన్న, భాస్కర్ పాల్గొన్నారు.


డోర్నకల్: పెరుమాళ్ల సంకీసలో సర్వే చేస్తున్న నాయకులు

డోర్నకల్: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదలకు అందడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టి వెంకన్న తెలిపాడు. మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో ఆదివారం ఇంటింటా పార్టీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బ వెంకటరెడ్డి, గండు రవి, మాలకొండయ్య, కొర్ని రవి, శ్రీను పాల్గొన్నారు.


మరిపెడ రూరల్: సర్వే చేస్తున్న అల్వాల వీరయ్య

మౌలిక వసతులు కల్పించాలి

మరిపెడ రూరల్/దంతాలపల్లి: గ్రామాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య అన్నారు. ఆదివారం మండలం ఆనెపురం గ్రామంఓ సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాణాల రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం అందించే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పారదర్శకత పాటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. యాకూబ్, వెంకన్న, భిక్షపతి, మంగ్య, వెంకన్న పాల్గొన్నారు.

18వ వార్డులో సీపీఐ జెండా ఎగురవేయాలి

నెహ్రూసెంటర్: మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో సీపీఐ జెండాను ఎగురవేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని షీఖార్‌ఖానగడ్డలో రేషపల్లి నవీన్ అధ్యక్షతన ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ 99వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. డిసెంబర్29న అమరజీవి ధర్మన్న వర్ధంతిని నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారధిరెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, చిదిరాల జ్ఞానేశ్వర్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రభుత్వ హామీని నెరవేర్చాలి

బయ్యారం: రెండులక్షలకు పైగా ఉన్న రైతుల రుణాలపై ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రుల మాటలు నమ్మి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రైతులు బ్యాంకుల్లో డబ్బులు చెల్లిస్తే ఇప్పటి వరకు రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన ప్రభుత్వపరంగా రాకపోవటం సరికాదన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష



మహబూబాబాద్: సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎఐఎఫ్‌టీఓ) ఉపాధ్యక్షురాలు బి.గీత డిమాండ్ చేశారు. సమ్మెకు ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కర్, బాబు లాల్, రవిందర్, ఉదయ్, రవి, ప్రభావతి, కవిత అరుణ, ఉమ పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు సాగాలి

కేసముద్రం: మున్నూరు కాపులకు రాజకీయాలను శాసించే శక్తి, పాలించేశక్తి ఉందని, ఇందు కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంకే కన్వెన్షన్ హాల్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, ఏపీ రాష్ట్రంలోని భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపనేని నరేందర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సి.విఠల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికలు



నెల్లికుదురు: రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడల ఎంపిక పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుగుతున్నాయని ఆర్గనైజింగ్ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ జి.సత్యనారాయణ, రాష్ట్ర క్రీడల పరిశీలకులు పీవీ రమణ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు మణిపూర్ రాష్ట్రంలో తాగుతా కురుషు, ఢిల్లీలో జరిగే నెట్‌బాల్, చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే కోర్ఫా జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పరిశీలకులు కృష్ణమూర్తి, శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్లు చెడుపల్లి అయిలయ్య, కొప్పుల శంకర్, కొమురయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

గార్ల: ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని ఈనెల 16న పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్. గణేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

వైభవంగా శ్రీదత్త పౌర్ణమి



మహబూబాబాద్ రూరల్: శ్రీదత్త పౌర్ణమి పూజా వేడుకలను జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వందనం కమల్, కార్యదర్శి ఇమ్మడి చంద్రప్రకాశ్, కోశాధికారి బొడ్ల రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు అంక్రుత్ పాండే ఆధ్వర్యంలో శ్రీదత్త పౌర్ణమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో చొడవరపు విద్యాసాగర్, వందనం వాణి, బొడ్ల వెంకటయ్య, భువనగిరి రవీంద్రగుప్తా, కొదుమూరి శివకుమార్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని ధర్నా



గార్ల: మండలంలోని పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పాకాల ఏటి వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టిబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా బ్రిడ్జిని నిర్మించాలని కోరుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రమేశ్, నరసింహరావు, సుధాకర్‌రెడ్డి, జనార్దన్, వీరన్న, రమేష్, నాగేష్, లోకేష్, మోహన్‌రెడ్డి, వెంకన్న, భిక్షం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

- బీజేపీ రాష్ట్ర నాయకుడు రాంబాబు

మరిపెడ రూరల్: బీజేపీతోనే సుస్థిరమైన పాలన సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. ఆదివారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో బీజేపీ మండల బూత్‌స్థాయి అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాదె రాంబాబు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో పార్టీకి మంచి ఆదారణ లభిస్తుందని, వచ్చే స్థానిక సంస్థల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం పార్టీలో చేరిన పలువురికి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వైవీ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మండల అధ్యక్షుడు కట్రోజు గంగాధర్, నాయకులు భాస్కర్, భూక్య సుధాకర్, హుస్సేన్ పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న గాదె రాంబాబు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామ శివారు ఈర్య తండా వద్ద చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి ఆదివారం కేసు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని కేసముద్రం మండలం బేరువాడకు చెందిన బోడ శ్రీను తన ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ వైపునకు వస్తున్నాడు. అతడి వెనుకాలే కేసముద్రం మండలం బోడ మంచ్యతండాకు చెందిన ధరావత్ లాలు తన మామ ధరంసోత్ లక్ష్మతో కలిసి ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ వైపునకు వస్తున్నారు. అదే సమయంలో వెనకాలే వస్తున్న శ్రీను ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. లాలుకు తీవ్రగాయాలుకాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ రోహిణి ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాధితుడి కుమారుడు తరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కొత్తగూడలో ఒకరికి..

కొత్తగూడ: మండలంలోని ముస్మి గ్రామానికి చెందిన గొంది కృష్ణ మండలకేంద్రం నుంచి ముస్మికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రౌతుగూడెం గ్రామ సమీపంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యంకుప్ప పరదాపై పెట్టిన రాయి తగిలి కిందపడ్డాడు. ఈ ఘటనలో కృష్ణ తలకు గాయాలు అయ్యాయి. 108లో కృష్ణను నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

అంబేడ్కర్ ఆశయాలు ఆచరణీయం

డోర్నకల్: బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాలు ఆచరణీయమని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జి.పరశురాములు తెలిపారు. స్థానిక సుభాష్‌వీధిలో ఆదివారం జరిగిన భారతీయ బౌద్ధ మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ ప్రపంచంలోని గ్రంథాలన్నీ చదివి, భారతదేశంలోని బౌద్ధమే గొప్పదని భావించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అంబేడ్కర్, జిల్లా అధ్యక్షుడు చిలకబత్తిని మాణిక్యరాజ్ పాల్గొన్నారు. అనంతరం బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో బుద్దిస్ సొసైటీ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చిలకబత్తిని మాణిక్యరాజ్, ప్రధాన కార్యదర్శిగా జర్పుల రాము, కోశాధికారిగా ఇట్టమల్ల యశ్వంత్, ఉపాధ్యక్షుడిగా దోమల కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బాలునాయక్, ముత్తయ్య, వీరన్న ఎన్నికయ్యారు.


మాట్లాడుతున్న పరశురాములు

గొర్రెల పంపిణీలో నగదు అందించాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

తొర్రూరు రూరల్: ప్రభుత్వం అమలు చేయనున్న రెండోవిడత గొర్రెల పంపిణీలో నగదును అందించాలని జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మన బోయిన యాకయ్య డిమాండ్ చేశాడు. ఈనెల 19న హైదరాబాద్‌లో చేపట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సంబంధిత కరపత్రాలను ఆదివారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం గొర్రెల పంపిణీలో అవినీతికి పాల్పడిందనే సాకుతో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీని ప్రారంభించకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎద్దు ఐలయ్య, గజ్జి మల్లయ్య, మహేష్, చంద్రశేఖర్, యాకయ్య, నరేష్, భీమయ్య, మురళి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి


మాట్లాడుతున్న సుగుణాకర్‌రాజు

తొర్రూరు: విద్యార్థులపైన ఒత్తిడి లేకుండా క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని తొర్రూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సిద్ధార్థ హైస్కూల్‌లో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ వారి ఆధ్వర్యంలో చర్చా గోష్టి కార్యక్రమాన్ని ఫోరమ్ జిల్లా ఇన్‌చార్జ్ దొనికెన కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉంటూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకునే విధంగా అధ్యాపకులు, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త సుందర్‌రాజు, ఎంఈఓలు మహంకాళి బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, హెచ్ఎంలు తండ ప్రభాకర్, వేణుమాధవ్‌రెడ్డి, ఆక్కెర శంకర్, కరస్పాండెంట్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- రూరల్ సీఐ పి.సర్వయ్య

మహబూబాబాద్ అర్బన్: క్రీడల్లో గెలుపోటములు సహజమని రూరల్ సీఐ పి.సర్వయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 4వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ సీనియర్ పురుషుల చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ సర్వయ్య హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు మానుకోట జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రథమస్థానం హైదరాబాద్ జట్టు, ద్వితీయ స్థానం సిద్దిపేట జట్టు, తృతీయ స్థానం జిల్లా జట్టు సాధించారు. క్రీడాకారులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో బేస్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ ప్రభాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంజీవ, ప్రేమ్‌కుమార్, కోశాధికారి కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్లు పద్మావతి పాల్గొన్నారు.


కప్‌ను అందజేస్తున్న సీఐ సర్వయ్య

రుణమాఫీ చేయాలని రిలే దీక్ష


దీక్షకు మద్దతు తెలుపుతున్న సంఘాల నాయకులు

కురవి: ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని కోరుతూ మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు, జర్నలిస్టు బేతమల్ల సహదేవ్ ఆదివారం కురవిలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం సెంటర్ వద్ద రైతు కన్నీటి రిలే నిరహార దీక్ష చేపట్టాడు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేశాడు. ప్రభుత్వం స్పందించి రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ కాని రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుతు చిత్తనూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, రాజునాయక్, నర్సింహరావు, ఇరుగు వెంకన్న, తదితరులు దీక్షకు సంఘీభావం తెలిపారు.

యువకులు కబడ్డీలో సత్తాచాటాలి


క్రీడాకారులతో సీఐ దేవేందర్

మహబూబాబాద్ అర్బన్: యువకులు కబడ్డీలో సత్తాచాటాలని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం 50వ జూనియర్స్ బాలబాలికల జట్లు ఎంపికలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలో ఎక్కువ శాతం క్రీడల్లో ఉన్న వారు ఎంపిక కావడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు వెంకట్‌రెడ్డి, ఏకాంబరం, శ్రీనివాస్, కుమార్‌స్వామి, చాంప్లానాయక్, యాకన్న, అనిల్, శ్రీను, ఇమామ్, అఖిల్, అన్వేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బెల్టుషాపులను తొలగించాలి

కొత్తగూడ: గ్రామాల్లో చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను తొలగించాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ నాయకులు మండల కేంద్రంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ.. గ్రామాల్లో బెల్టు షాపులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, యాదగిరి యుగేందర్, రామస్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

శ్రమదానం

డోర్నకల్: స్థానిక పాతడోర్నకల్‌లోని 9వ వార్డు పరిధిలో ఆదివారం శ్రమదానం చేసి వీధిలో గుంతలు పూడ్చారు. స్థానిక వార్డు కౌన్సిలర్ బోరగల్ల శరత్ ఆధ్వర్యంలో స్థానికులు ఓ వీధిలో గుంతలు పూడ్చారు. కార్యక్రమంలో సాధనాల రాము, సూర మధు, తదితరులు పాల్గొన్నారు.

మర్చంట్ అసోసియేషన్ ఎన్నిక

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బవిరిశెట్టి రాజేశ్వర్ రావు ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శిగా మహ్మద్ జానీ, కోశాధికారిగా గుండా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మాలె నవీన్, ముఖ్య సలహాదారుడిగా కట్ట యాదగిరి ఎన్నికయ్యారు.

విజయవంతం చేయండి

కొత్తగూడ: గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 17 తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని టీయూఐసీ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాజు, భిక్షపతి, కుమారస్వామి పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

కొత్తగూడ: మండలకేంద్రంలో శంకర కంటి ఆస్పత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్తంగా ఆదివారం మండలకేంద్రంలో మెగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు నాలుగు వందల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 77మందికి ఆపరేషన్లు చేసేందుకు హైదరాబాద్‌లోని శంకర కంటి ఆస్పత్రికి తరలించారు.

నూతన కమిటీ ఎన్నిక

డోర్నకల్: డోర్నకల్ జైన్‌సమాజ్ మహిళా మండల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అశోక్‌భవన్‌లో జరిగిన జైన్ సమాజ్ మహిళా మండల్ సమావేశానికి హైదరాబాద్ నుంచి 55మంది రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో మహిళా మండల్ అధ్యక్షురాలిగా సుశీలపాట్నీ, కార్యదర్శిగా భారతికాలా, కోశాధికారిగా వినీతాకాలా, ప్రమాణస్వీకారం చేశారు.

మహా అన్నదానం

తొర్రూరు: ప్రజాసేవ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, సేవ సంఘాలు, అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

డోర్నకల్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పునపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

ధర్నాను జయప్రదం చేయాలి

నెల్లికుదురు: హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఈనెల 19న జీఎంపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంచాల వెంకన్న, హరీశ్, రాజు, యాకన్న, వెంకన్న, శ్రీశైలం, రాంమల్లు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో ఇంటిపన్ను వసూలు

గార్ల: ఇందిరమ్మ ఇళ్ల సర్వే పేరుతో పంచాయతీల్లో అధికారులు నిర్వహిస్తున్న ఇంటి పన్నుల వసూళ్లను నిలుపుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు. మండలంలోని పినిరెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో సమస్యలపై నిర్వహించిన ఇంటింటి సర్వేను ఉద్దేశించి వారు మాట్లాడారు.

వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



నెహ్రూసెంటర్: స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని మానుకోటలో ఏర్పాటు చేయాలని నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

కొండగట్టుకు అంజన్న స్వాములు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని బాబునాయక్ తండాకు చెందిన ఆంజనేయ స్వామి దీక్ష స్వీకరించిన స్వాములు భూక్యా రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం కొండగట్టు అంజన్నస్వామి ఆలయానికి తరలివెళ్లారు. ఈసందర్భంగా గుండ్రాతిమడుగు అర్చకులు రంగభట్టార్ స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామి దీక్ష స్వీకరించిన స్వాములకు ఇరుముడిధారణ చేశారు. కార్యక్రమంలో స్వాములు భూక్య పవన్, భూక్య దేవేందర్, భూక్య రాము, భూక్య సర్వన్, భూక్య జగన్ పాల్గొన్నారు.

'వాకింగ్‌తో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు'



మహబూబాబాద్ అర్బన్: వాకింగ్‌తో ఆరోగ్యంగా ఉంటామని ప్రముఖ వైద్యుడు సీహెచ్ దేవిరెడ్డి అన్నారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఏడవ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు పాలబిందెల మల్లయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా దేవిరెడ్డి మాట్లాడుతూ.. నడక అనేది ఆరోగ్యకరమైన జీవన విధానానికి తొలిమెట్టని, వాకింగ్ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు షంబయ్య, సదానందం, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్, ప్రసాద్, శ్రీనివాస్, పరాంధామయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, కనకయ్య, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.